# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 23 జూన్, 2023.

**కదం తొక్కుతూ.. పదం. పాడుతూ**

**ఉప్పెనలా కదిలిన పోలవరం పోరుకేక పాదయాత్ర**

**నాల్గవరోజు కూటూరులో ప్రారంభం**

పోలవరం నిర్వాసితుల హక్కుల కాపాడేందుకు సీపీఎం చేపట్టిన మహా పాదయాత్ర నాల్గవరోజు కూటూరులో ప్రారంభమైంది. కదం తొక్కుతూ పదం పాడుతూ అత్యధిక గిరిజన యువత భాగస్వాములయ్యారు. ఈ మహా పాదయాత్రలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం అగ్ర భాగాన నిలిచి పోలవరం నిర్వాసితుల పోరాటాన్ని ముందుకు నడిపించారు. ఈ నెల 20వ తేదీన నెల్లిపాకలో ప్రారంభమైన మహా పాదయాత్ర 23వ తేదీ నాటికి సుమారు 80 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. భానుని భగభగలు, వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఉరికే ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. కూటూరులో బయలు దేరిన మహా పాద యాత్ర ముల్లూరు, అభిచర్ల, లింగాపురం మీదుగా మధ్యాహ్నం రేగులపాడు కి చేరుకుంది. అభిచర్ల గ్రామంలో ఆదివాసీలు హరతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు మహా పాదయాత్రకు అంబలి పంపిణి చేసి దాహర్తిని తీర్చారు.

లింగాపురంలో ఆదివాసుల ఆయుధాలు అయినా విల్లంబులు, కొమ్ము బూర అధినాయకులకు అందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంపై ఎక్కు పెట్టారు. స్థానిక మహిళ అయిన మిడియం రాములమ్మ గత ఏడాది వచ్చిన వరదలలో కొండల పైకి వెళ్లి గుడారాలు ఏర్పాటు చేసుకొని ఆశ్రయం పొందామని తెలిపింది. 45 కాంటూరులో ఉన్న తమ గ్రామం గోదావరికి 37 అడుగులకే మునిగిందని ఆవేదన వ్యక్తం చేసారు. భోజన విరామ అనంతరం కోడేరు, రాయిగూడెం మీదుగా బొజ్జరాయి గూడెం చేరుకుంది.

**మోడీ, జగన్లకు పాలిచే హక్కు లేదు.**

**మాట తప్పడం, మడమ తిప్పడం లో జగనే నెంబర్ 1**

**జూన్ 4వ తేదీలోపు స్పష్టమైన హామీ ఇవ్వాలి.**

**లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం.**

**పోరుకేక మహా పాదయాత్రలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు**

లింగాపురం, రేగుల పాడులలో సభలు నిర్వహించారు. ఈ సభలకు కూనవరం మండల వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య అధ్యక్షత వహించారు. సభనుద్దేశించి రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విభజన చట్టాలను తుంగలో తొక్కి రాష్ట్రానికి మోడీ చేయి చూపించింది అని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితులకు అందించాల్సిన పరిహారం, పునరావాసం చెల్లింపులపై పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రశ్నించాల్సిన రాష్ట్ర పాలకులు ఇక్కడ వెర్రి కేకలు వేస్తూ కాలం గడుపుతున్నారని అన్నారు. దమ్ముంటే కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వాన్ని నిలాదీయాలని అన్నారు. కేంద్రం విడుదల చేసే నిధులతో కాంట్రాక్టర్ల జేబులు నింపుతూ కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్నారని మండి పడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గాలను సహించేది లేదని అన్నారు.తాడో పేడో తేల్చుకొనే సమయం ఆసన్నమయిందని అన్నారు. జూలై 4వ తేదీన జరిగే మహా ధర్నాకు గ్రామ గ్రామాన నిర్వాసితులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. మాట తప్పడం, మడమ తిప్పడంలో జగనే నెంబర్ 1 అని విమర్శించారు. జులై 4తేదీ లోపు పాలక పార్టీలు స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

అభిచర్ల గ్రామంలో జరిగి సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మంతెన సీతారాం మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో తెలివి తక్కువ ప్రభుత్వాలు ఉన్నాయని విమర్శించారు. ఓ భారీ ప్రాజెక్ట్ నిర్మించే క్రమంలో పునరావాసం కల్పించే పద్ధతి ఇదేనా అని ప్రశ్నించారు. వందల సంవత్సరాలనుండి ఆదివాసీలు ఇక్కడే నివసిస్తున్నారని అన్నారు. గిరిజన చట్టాలను సైతం తుంగలో తొక్కి మోడీ ప్రభుత్వం నిరంకుశంగా ప్రవర్తిస్తుందని అన్నారు. లింగాపురం లో జరిగిన సభలో సీపీఎం. జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ జులై 4వ తేదీన జరిగే మహాసభకు పోలవరం నిర్వాసితులు గోదారి తరంగం ల కదిలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. వాణిశ్రీ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, మండల కార్యదర్శి పాయం సీతా రామయ్య, ప్రజా ప్రతినిధులు ప్రదీప్ కుమార్, పులి సంతోష్ కుమార్, వెంకమ్మ, నాగమణి, అమ్మాజీ, కారం లక్ష్మి, మాజీ ఎం.ఎల్.ఏ సతీమణి చుక్కమ్మ, మాజీ సభ్యులు నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



**(జె.జయరాం)**

ఆఫీసు కార్యదర్శి